నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
28 మే 2025
పేజీలు 8




# నాలుగేండ్ల కోర్సు.. నలభై ఏండ్ల కెరీర్‌కు పునాది

**దేశ వ్యాప్తంగా ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే పలు ప్రవేశ పరీక్షలు దాదాపు ముగిశాయి. ఇంకా ఒకటి, రెండు ఉన్నా ఇప్పటికే మేజర్ పరీక్షలైన జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, బిట్‌శాట్-1, టీజీ ఎప్‌సెట్, కొమెడ్, ఏపీ ఎప్‌సెట్ తదితర పరీక్షలు ముగిశాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్ తప్ప మిగిలిన పరీక్షల ఫలితాలు కూడా విడుదలయ్యాయి. ఈ సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు ఏ కోర్సు తీసుకోవాలి ? కాలేజీ ఎంపిక ఎలా? కౌన్సెలింగ్ తదితర అంశాలపై అనేక సందేహాలుంటాయి. ఈ సమయంలో వారు కొన్ని ప్రాథమిక అంశాలను గుర్తుపెట్టుకొని ముందుకెళితే చక్కటి భవిష్యత్తు ఉంటుంది.**

## ఇంజినీరింగ్ ప్రవేశాల్లో ఇవి కీలకం



### Quick Checklist Before You Choose

- నాకు ఈ సబ్జెక్ట్ మీద ఆసక్తి ఉందా?
- ఈ బ్రాంచ్ ప్లేస్‌మెంట్ స్కోప్ బాగుందా?
- ఈ కాలేజ్‌లో Internship chances & Exposure ఉందా?
- నేను Long-Term Career కు ఎలా ప్రిపేర్ అవుతాను?

**విద్యార్థి ఆసక్తి**

- ఏ కోర్సులో చేరాలనే దానిలో కీలకపాత్ర పోషించేది విద్యార్థి ఆసక్తి. అయితే చాలామందికి దీనిలో రెండు రకాల సమస్యలు వస్తుంటాయి. ఆకర్షణ వేరు, ఆసక్తి వేరు. ఈ రెండింటి మధ్య ఉన్న చిన్న గీతను అర్థం చేసుకోవాలి. అదే సమయంలో విద్యార్థి బలాలు, బలహీనతలను బేరీజు వేసుకుని ముందుకెళ్లాలి. ఉదాహరణకు విద్యార్థికి మెకానికల్, డిజైన్‌లో ఆసక్తి ఉంటే మెకానికల్, ప్రొడక్షన్ ఇంజినీరింగ్ తీసుకోవాలి. ఒకవేళ లాజికల్ థింకింగ్, ఎప్పటికప్పుడు అపడేట్ చేసుకుని చాలెంజింగ్ మనస్తత్వం ఉంటే సీఎస్ఈ లేదా దాని అనుబంధ కోర్సులు తీసుకోవాలి. లేదా ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ తదితర అంశాల్లో ఆసక్తి ఉంటే ఈసీఈ, ఈఐ, ఈఈఈ వంటి సర్క్యూట్ బ్రాంచీల్లో చేరాలి. ఇలా చేస్తే చదివే కోర్సుపై ఆసక్తితో ఆ రంగంలో రాణించడానికి పుష్కలంగా అవకాశాలు ఉంటాయి.

**మార్కెట్ ట్రెండ్స్**

- ఇది కూడా ముఖ్య ప్రమాణం. తోటివారు తీసుకుంటున్నారని కాకుండా రాబోయే రోజుల్లో ఏ బ్రాంచీకి డిమాండ్ ఉంటుందో, ఏయే రంగాలు అభివృద్ధి చెందుతున్నాయో సరిగ్గా అంచనావేయాలి. దీనికోసం నిపుణులు, సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలి. ఉదాహరణకు ప్రస్తుతం రాబోయే దశాబ్దం అంతా ఏఐ, ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, వీఎల్ఎస్ఐ, ఐవోటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, సెమీకండక్టర్, చిప్ డిజైనింగ్ వంటి రంగాలకు డిమాండ్ ఉంటుంది. అదేవిధంగా కోర్ బ్రాంచీల్లో రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగ్గ నిపుణుల కొరత కూడా కనిపిస్తుంది. కాబట్టి మీరు ఆసక్తి, భవిష్యత్తు రెండింటిని ఆధారంగా కోర్సు ఎంపిక చేసుకోవాలి.

**కాలేజీ ఎంపిక**

- కాలేజీ ఎంపిక కూడా కీలకమే. ఎందుకంటే రాబోయే నాలుగేండ్లు మీ జీవితం దానితో ముడిపడి ఉంటుంది. పీర్ గ్రూప్, ఫ్యాకల్టీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రీసెర్చ్, ప్లేస్‌మెంట్స్ ఇవన్నీ ముఖ్యం. వీటితోపాటు కింది కొన్ని పేరామీటర్లను పరిగణనలోకి తీసుకోవాలి అవి.. అక్రెడిటేషన్స్ (న్యాక్, ఎన్‌బీఏ), ప్లేస్‌మెంట్స్ రికార్డు, ఇంటర్న్‌షిప్, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్, ఆలుమ్నీ నెట్‌వర్క్ తప్పక చూసుకోవాలి.

**కోర్సు తర్వాత అవకాశాలు**

- క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, ఆఫ్‌లైన్ ప్లేస్‌మెంట్స్, ఉన్నత చదువుకు అవకాశాలు, గేట్/జీఆర్ఈ, క్యాట్ వంటివి. ప్రభుత్వ ఉద్యోగాలు వీటన్నింటిని పరిశీలించిన తర్వాతే కోర్సు ఎంపిక చేసుకోవాలి

**చివరగా...**

- మీ ఆర్థిక పరిస్థితి తప్పక పరిగణనలోకి తీసుకోండి. ఫీజు తక్కువైనా ఫ్యాకల్టీ, ప్లేస్‌మెంట్స్ మంచిగా ఉంటే అటువంటి కాలేజీలు వ్యాల్యూ ఆఫ్ మనీ అవుతాయి.
- Branch is for Life, College is for 4 years
- పేరున్న కాలేజీ కాదు ఆపర్చునిటీస్‌ను ఇస్తున్న కాలేజీని ఎంపిక చేసుకోండి
- ఫ్రెండ్స్, బంధువులు, సొసైటీ ఒత్తిడి వల్ల నిర్ణయం తీసుకోవద్దు
- అవసరాన్ని బట్టి ఆలుమ్నీ, కోర్సు ఫైనల్ ఇయర్ చదువుతున్న వారితో మాట్లాడండి
- ఇప్పుడు సింపుల్‌గా తీసుకున్న నిర్ణయం ఫ్యూచర్ బిల్డ్ చేస్తుందన్న విషయం మరవద్దు.
- నాలుగేండ్ల కోర్సు నలభై ఏండ్ల కెరీర్‌కు పునాది అవుతుంది.



కేశవపంతుల వేంకటేశ్వరశర్మ